# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


కొవ్వూరు అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆస్తి ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చని తూర్పుగోదావరి జిల్లా అగ్రిమాపక అధికారి సిహెచ్ మార్టిన్ లూథరన్ కింగ్ తెలిపారు. కొవ్వూరు పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా నాలుగో రోజు శుక్రవారం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొవ్వూరు ప్రైవేట్ స్కూల్స్ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హోలీ ఏంజెల్స్ శ్రీ అభ్యాస స్కూళ్ల లో విద్యార్థులకు తూర్పుగోదావరి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సిహెచ్ మార్టిన్ లూథర్ కింగ్ కొవ్వూరు ఫైర్ అధికారి వేణు అవగాహన కల్పించారు. కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు ఆధ్వర్యంలో అగ్రిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అని డెమో చేసి చూపించారు. గ్యాస్ సిలిండర్ లీకేజ్ విద్యుత్ షార్ట్ సర్క్యులేట్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మంటలను ఆర్పడంలో మెలకువలు మంటల్లో చిక్కుకున్నప్పుడు తప్పించుకునే విధానం ఇతరుల చిక్కుకున్నప్పుడు ఎలా కాపాడాలి ప్రథమ చికిత్సకు ఎలా తీసుకెళ్లాలి విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో డెమో చేపించారు

ఈ కార్యక్రమంలో .ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జి నరేష్ వైస్ చైర్మన్ ప్రిన్సిపాల్ ఎం సుకన్యవాణి హోలీ ఏంజెల్స్ శ్రీ అభ్యాస స్కూల్ ప్రిన్సిపల్ క్రిస్టియన్ సేవ సంఘ జాతీయ కన్వీనర్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ విద్యార్థులు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశీష్ లాల్ కు కాపవరం నుండి యువత స్వాగత ర్యాలీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులై తొలిసారి కొవ్వూరు నియోజకవర్గానికి విచ్చేసిన కొత్తపల్లి ఆశిష్ లాల్ కు కాపవరం జంక్షన్ వద్ద కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నామా సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో తాళ్లపూడి నుంచి అభిమానులు పాల్గొన్నారు. కాపవరం నుంచి కొవ్వూరు నివాసం వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవి నిచ్చిన జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ కు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని లాల్ వెల్లడించారు. ఈ ర్యాలీ కార్యక్రమం లో కొవ్వూరు, తాళ్లపూడి మండలాల నుండి భారీగా అభిమానులు, యువత పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొవ్వూరు మండలం ఆరికి రేవుల, ధర్మవరం, కాపవరం సీతంపేట పసివేదల తోగొమ్మి వాడపల్లి వేములూరు ఐ పంగిడి కుమార దేవం గ్రామాలకు చెందిన13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనింది నుండి మంజూరైన 7,87,439/- ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి టీవీ రామారావు అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ ఎంపీపీ కాకర్ల నారాయుడు దాయన రామకృష్ణ కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు టిడిపి జిల్లా కార్యదర్శి కళాధర్ చక్రవర్తి టిడిపి కొవ్వూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వెంకట్రావు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ జనసేన సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ డిఎన్ఎల్ ప్రసాద్ పోలిశెట్టి శివ వేమగిరి వెంకట్రావు సోమలక్ష్మి చౌటుపల్లి సూర్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఎల్కతుర్తి ప్రజల మనసుల్లో నిలిచిన ఎస్ఐ ప్రవీణ్... సేవకు కృతజ్ఞతలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**



ఎల్కతుర్తి ప్రాంతంలో విధులు నిర్వహించిన ఎస్ఐ ఎ ప్రవీణ్ కుమార్ తన కర్తవ్య నిబద్ధత ప్రజల పట్ల చూపిన సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు పొందారు ఎప్పుడైనా అందుబాటులో ఉండి ప్రజల ఫిర్యాదులను శ్రద్ధగా విని వేగంగా స్పందిస్తూ సమస్యలకు పరిష్కారం చూపిన అధికారిగా ఆయన ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకొని నమ్మకాన్ని గెలుచుకున్న ఆయన సేవలను ఎల్కతుర్తి ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడంలో ఆయన పాత్ర ఎంతో ముఖ్యమైంది ఇటీవల ఆయనను ఏ ఆర్ కు అటాచ్ చేసిన నేపథ్యంలో ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ స్థానిక ప్రజలు కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి సేవాభావం కలిగిన అధికారులు ఎక్కడ పనిచేసినా ప్రజలకు న్యాయం భద్రత అందిస్తారనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఉన్నతాధికారుల నిర్ణయాలను గౌరవిస్తూ భవిష్యత్తులో కూడా ఎస్ఐ ప్రవీణ్ మరింత ఉన్నత స్థానాల్లో సేవలు అందించాలని ఎల్కతుర్తి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు "ప్రజల కోసం పనిచేసిన అధికారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు" అనే మాటకు ఎస్ఐ ప్రవీణ్ నిదర్శనం

# మున్సిపల్ పరిధిలో కి మరో రెండు మున్సిపల్ ఉన్నత పాఠశాలలను చేర్చాలి .

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం, రాజమండ్రి నగరానికి దీటుగా జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల ముందుతరాల భవిష్యత్ కోసం మున్సిపల్ ఉన్నత పాఠశాలల అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు కొవ్వూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఒక్కే ఒక్క మున్సిపల్ పాఠశాల ఉండుట వల్లన, అది విద్యార్థుల ప్రాంతంలకు దూరంగా ఉండుట వల్లన ప్రవేట్ పాఠశాల లకు మొగ్గు చూపుతున్నారు. కొవ్వూరు పట్టణం గ్రేడ్ 1 మున్సిపాలిటీ, 28 వార్డులు త్వరలో అవుతున్న సందర్భంగా విద్యాశాఖ పరిధిలో కొవ్వూరు పట్టణ మున్సిపాలిటీ నందు మరో రెండు మున్సిపల్ ఉన్నత పాఠశాలలను 2 వ వార్డులోను, 19వ వార్డు లోను ఏర్పరస్తే దూర ప్రాంతం విద్యార్థులు, ప్రైవేట్ స్కూల్ లకు వెళ్లకుండా పేద, మధ్యతరగతి పిల్లలకు ఉన్నత విద్య అందుబాటులోనికి వస్తుంది. ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య అందుతుంది. ఫీజుల భారం ఉండదు. ఇప్పుడు పిల్లల తల్లిదండ్రులు చదువుకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారు. కావున దయచేసి 2 వ వార్డ్ లో, 19వ వార్డు లో ప్రాధమిక పాఠశాలలు ఉన్నవి. వాటికి అనుసంధానంగా కొవ్వూరు మున్సిపల్ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేస్తే కొవ్వూరు పట్టణం లో ఉన్న పేద, మధ్య తరగతి విద్యార్థిని, విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పాడుగలరని కొవ్వూరు పట్టణ వాసులందరూ తరుపున తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలోశాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావుకి వినతి పత్రం అందజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రభుత్వానికి ఈ సమస్య తెలియజేసి పరిష్కరించాలని శాసనసభ్యులను కోరారు.



# ప్రకాష్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు గౌతమ్ గౌడ్ ప్రత్యేక దృష్టి..

**హఫీజ్ పేట్ నీల గిరి వార్త.. శుక్రవారం**

రోజు ఉదయం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ స్మశాన వాటికను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ స్వయంగా సందర్శించారు. ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సాగర సంగం , క్రిస్టియన్ సంఘం సభ్యుల విన్నపం మేరకు స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ప్రతాప్ , వర్క్ ఇన్స్పెక్టర్ మల్లేష్ లు పాల్గొన్నారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, స్మశాన వాటికలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి గౌతమ్ గౌడ్ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షులు చింతకింది పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ముదిరాజు, లిబెనర్జీ ,రాజారాం, ఆంజనేయులు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి అని నిరూపిస్తే దేనికైనా సిద్ధం

## సర్వే నంబర్ 130 లో నా పట్టా భూమి ఉంది

## నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి..

## కౌన్సిలర్లు బ్లాక్ మెయిల్ చేస్తే భయపడేది లేదు

## పేదలను డబ్బుల కోసం పీడిస్తూ, బ్లాక్ మెయిల్ నాయకులను తాండూరు నుంచి తరిమికొట్టాలి

## నిర్మాణ స్థలం వద్ద సమావేశంలో అబ్దుల్ ఆహాద్

**తాండూరు, ఏప్రిల్ 17 నీలగిరి వార్త :**

తాండూరులోని సర్వేనెంబర్ 130 భూమి ప్రభుత్వానదని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని తాండూర్ చెందిన అబ్దుల్ ఆహాద్ పేర్కొన్నారు. ఈ భూమి తనదే అని అన్ని ఆధారాలు సర్వే రిపోర్టు సంబంధించిన పత్రాలను ఆయన చూపించారు. శుక్రవారం ఆయన నిర్మాణంలో ఉన్న స్థలం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు కొన్ని రోజులగా ఈ విషయమై లేనిపోని ఆరోపణలు చేస్తూ తనను బద్నాం చేస్తున్నారని సూచించారు. ఈ భూమి ప్రభుత్వాని దని వారు ఆధారాలు చూపిస్తే దేనికైనా సిద్ధమని తెలిపారు. వారి వద్ద ఏమైనా ఆధారాలుంటే ప్రభుత్వానికి , మున్సిపాలిటీకి సమర్పించాలని అన్నారు. తప్పుడు ఆరోపణలు, చేసి బ్లాక్ మెయిల్ చేస్తే ఊరుకునేది లేదని, ఈ విషయమై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని అన్నారు. 1983 నుండి తన వద్ద అన్ని ఆధారాలు, పేపర్లు ఉన్నాయని తెలిపారు. అధికారికంగా రెవెన్యూ, సర్వేయర్ సంయుక్తంగా సర్వే చేసి వచ్చిన మ్యాప్ ప్రకారం తాను నిర్మాణాలు చేస్తున్నానని అన్నారు. మున్సిపాలిటీలో ఈ స్థలానికి సంబంధించి పన్నులు సైతం చెల్లించానని చెప్పారు. పట్టణ ప్రజలు నాయకులు సహకారం అందిస్తే బ్లాక్మెయిల్ చేసే వారిని తాండూరు నుంచి తరిమేస్తామని తెలిపారు. అవసరమైతే తాండూర్లో ఉన్న అందరిని జమచేసి వారు ఎవరెవరు వద్ద ఎంత డబ్బులు వసూలు చేశారు అనేది బయటపెడతానని తెలిపారు. పేదలు నిర్మించుకునే ఇళ్ల వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేస్తున్న చరిత్ర వారిదని అన్నారు. మేము అవసరమైతే పేదలకు ప్రజలకు సహకారం అందిస్తామని తెలిపారు. మాపై ఆరోపణలు చేస్తున్నవారి చరిత్ర తాండూర్ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు.



# ప్రైవేట్ స్కూళ్లకు బై బై... ప్రభుత్వ పాఠశాలలకే జై జై:

## ఇందిరానగర్ గ్రామసర్పంచ్ అంబాల రాజ్ కుమార్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**




"ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు" అంటూ ఇందిరానగర్ గ్రామంలో అవగాహన జ్వాల రగిలింది ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను ఘనంగా చాటి చెప్పారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో చైతన్యాన్ని నింపింది ఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ గట్టిగా హెచ్చరిస్తూ "ఖర్చుల భారం మోసే ప్రైవేట్ పాఠశాలలకన్నా నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మెరుగైనవి" అని స్పష్టం చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫాం మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రభుత్వ విద్యకు మద్దతు ప్రకటించారు

# కత్తితో ఇంటికొచ్చి దాడి చేసాడని వ్యక్తి పై పిర్యాదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం రాగోలపల్లి కి చెందిన నీరుకొండ రమేష్ అనే వ్యక్తి తన పై ఓ వ్యక్తి దాడి చేసాడని ఆ వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాళ్లపూడి పోలీస్ లకు పిర్యాదు చెసారు. వివరాల్లోకి వెళితే పోచవరం గ్రామానికి చెందిన సిరికొండ నాగరాజు అనే వ్యక్తి రాత్రి సమయం లో తన ఇంట్లో చొరబడి కత్తితో దాడి చేశాడని ఆ సమయం లో తన తండ్రి ఎదురవ్వగా రమేష్ లేడా, వాడిని చంపుతానని, బెదిరించి పారిపోయాడ ని తాళ్లపూడి పోలీస్ లకు పిర్యాదు చేశారు. తన ఇంటి పై దాడి చేసిన సిరికొండ నాగరాజూ నేర చరిత్ర కలిగిన వాడని అతని పై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రమేష్ పేర్కొన్నారు. తను టీడీపీ పార్టీ లో ఉండి పలు కార్యక్రమాలు లో పాల్గొంటుంటానని నాగరాజు వల్ల తనకు తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని పోలీస్ లకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొ నట్లు బాధితుడు నీరుకొండ రమేష్ విలేకరులకు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తాళ్లపూడి ఎస్సై టి. రామ కృష్ణ తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామానికి చెందిన రాజు హోమ్ కేర్ సర్వీస్ అధినేత మల్లిపూడి బాలకృష్ణ రత్నకుమారి కుమార్తెలు రేచల్,రిబ్కా ల పుట్టినరోజు సందర్భముగా అన్నదాన కార్యక్రమం. కొవ్వూరు గోష్పదా క్షేత్రం దగ్గర, రాజమండ్రి పుష్కర ఘాట్ దగ్గర వున్నా పేదవారికి భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లిపూడి బాలకృష్ణ కుటుంబ సభ్యులు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, గౌతమ్ లు పాల్గొన్నారు.



# ఉద్యోగ,ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజాక్ పిలుపు మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా పిఆర్టీయు,టీఎస్యుటీఎఫ్,ఎస్టీయు సంఘాల మండల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల అవలంబిస్తున్న జాప్యాన్ని తీవ్రంగా ఖండించారు.ముఖ్యంగా 51% ఫిట్మెంట్తో 2వ పి.ఆర్.సి ని తక్షణమే అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న సుమారు ?13,000 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పాత పెన్షన్ విధానాన్ని ( వోపిఎస్ ) పునరుద్ధరించాలని,నగదు రహిత వైద్య సేవల కోసం మెరుగైన ఈ విధానాన్ని తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ ఎస్.సుభాష్ యాదవ్,కన్వీనర్లు పురుషోత్తం,అంజయ్య లు పాల్గొన్నారు.వారితో పాటు ప్రెస్ సెక్రటరీ త్రివేణి,ట్రెసా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్,జిల్లా జాక్టో కన్వీనర్ విఠల్ లు పాల్గొని ప్రసంగించారు. అంతేకాకుండా ఈ నిరసనలో నాయకులు రామవేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,దస్త్రయ్య,కుమారస్వామి, రత్నం,మల్లికార్జున్,మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.



# తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తూ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం అనేది సాధారణంగా ఏర్పడినది కాదని, ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం, అమరుల త్యాగాల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. అలాంటి చరిత్రను అవమానించడం అనేది తెలంగాణ ప్రజల గౌరవాన్ని అవమానించడం వంటిదేనని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మియాపూర్ కాంగ్రెస్ నాయకులు,యువనేత యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..“తెలంగాణ ఆత్మగౌరవం పై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. మా రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాల్సిందే” అని హెచ్చరించారు.అలాగే, తెలంగాణ సాధనకు దారితీసిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ సేవలను గుర్తు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే పార్టీ ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యాదగిరిగుట్టలో సేవా కార్యక్రమం:

## 76వ నెల పూర్తి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవను జోడిస్తూ, (17/04/2026) అమావాస్య సందర్భంగా యాదగిరిగుట్టలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. గత 76 నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ సేవా యజ్ఞంలో భాగంగా.. నేడు కొండపై ఉన్న వానరులకు మరియు అరటి పండ్లు, పుట్నాలను అందించారు. మూగజీవాల పట్ల చూపుతున్న ఈ నిరంతర సేవా దృక్పథాన్ని పలువురు భక్తులు అభినందించారు.



# రోడ్డు ప్రమాదం సమయం లో ఎలా స్పందించాలి.

## అందరిని అలరించిన జీడిమెట్ల పోలీసుల మాక్ డ్రిల్ల్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐదవ రోజు “అరైవ్ అలైవ్” ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ట్రామా కేర్ సెంటర్, ఓ.ఆర్.ఆర్ ఎగ్జిట్-5 సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు తక్షణ సహాయక చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారికి ఎలా స్పందించాలి, వారిని సురక్షితంగా ఎలా తరలించాలి (సేఫ్ హ్యాండలింగ్ అఫ్ విక్టిమ్స్ ) అనవసరంగా కదిలించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు.అలాగే బ్లీడింగ్ కంట్రోల్ పద్ధతులు, గాయాలపై తక్షణ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) ఇవ్వడం, అత్యవసర పరిస్థితుల్లో సిపిర్ (కార్డిఓ పుల్మనరీ రెసుసైటేషన్ ) ఎలా చేయాలో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించడం జరిగింది. అదే విధంగా అత్యవసర సమయంలో 100/112 కి మరియు ఓ.ఆర్.ఆర్ ఎమర్జెన్సీ నెంబర్ 14449 కి కాల్ చేయాలని చెప్పడం జరిగింది.






# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి:

## కాప్రా తహసీల్దార్కు జేఏసీ వినతి

**కాప్రా నీలగిరి వార్త**

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టి జి ఆర్ఎస్ఏ జిల్లా కార్యదర్శి కాశీరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ కు వినతిపత్రం అందజేశారు.?పెండింగ్లో ఉన్న 5 డీఏలను ( డి ఏ), ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలి. జూన్ 2 లోపు కొత్త పీఆర్సీని ప్రకటించాలి. సీపీఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) పునరుద్ధరించాలి.నగదు రహిత వైద్యం కోసం ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలి. 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.




# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండన..

## అయాజ్ అహ్మద్ ఖాన్ టీ.పి.సి.సి,మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగా రెడ్డి జిల్లా..

**శేరిలింగంపల్లినీలగిరి వార్త**



తెలంగాణ ఏర్పాటును భారత్ పాకిస్తాన్ల విభజనతో పోలుస్తూ పార్లమెంట్లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నముఅని టి పి సి సి మైనారిటీ సెల్ రంగా రెడ్డి జిల్లా వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. తేజస్వి సూర్య మతి తప్పి మాట్లాడుతున్నారు సభలో పెట్టిన బిల్లు ఏంటి తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు ఏంటి?తేజస్వి సూర్య మాట్లాడుతుంటే కనీసం అడ్డుకునే స్థితిలో కూడా బిజెపి తెలంగాణ ఎంపీలు లేకపోవడం సిగ్గుచేటు.బిజెపి మొదటి నుండి తెలంగాణ వ్యతిరేకి ప్రధాని మొదలు ఆ పార్టీకి చెందిన కీలక నేతలు పలు సందర్భాల్లో తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన సహించబోము అని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి.రేపిస్టులను టికెట్లు ఇచ్చి ప్రోత్సహించినటువంటి పార్టీ బిజెపిఅని ఎద్దేవా చేశారు అట్లాంటి పార్టీ మహిళల హక్కుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది అత్రాస్, ఉన్నావ్ అత్యాచార దోషులను బిజెపిలో చేర్చుకుని ప్రోత్సహించింది ఆ పార్టీ నేతలే అని విమర్శించారు.

# 60 ఏళ్ల తెలంగాణ పోరాటం గురించి తెలుసుకో.. తేజస్వి సూర్య..!

## తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై మండి పడ్డ తెలంగాణ విదార్థి నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

బిజెపి ఎంపీ తేజస్వి సూర్య నిన్న పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును , ఇండియా,పాకిస్తాన్ ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోలుస్తూ కించపరుస్తూ మాట్లాడారు. తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలు ఏదైతే ఎంపీ మాట్లాడారో వాటిని వెంటనే వెనక్కి తిసుకోవాలని , తెలంగాణ ఉద్యమకారులకు మరియ యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లితెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేని దద్దమ్మ మాటలు మాట్లాడుతున్నావ్. అని అన్నారు ఒకప్పుడు మీ కర్ణాటక ప్రాంతంని ప్రాంతాలు కూడా హైదరాబాద్ రాష్ట్రంలో భాగమే..! నిజాం పాలనలో ఉన్నవే అని గుర్తు చేశారు. తెలంగాణ చరిత్ర నీకు తెలవదు, మీ నరేంద్ర మోడీకి తెలవదు..! మీ తాత ముత్తాతల చరిత్ర ఏందో.. తెలుసుకొని మాట్లాడు అని సూచించారు.బ్రిటిష్ కాలంలో ఇండియా - పాకిస్తాన్ విభజన ఎప్పుడు జరిగింది.? ఏపీ, తెలంగాణ విభజన ఎందుకు జరిగిందో..? అవగాహన లేకుండా రెండింటిని పోల్చుతూ మాట్లాడడం నీ తెలివి తక్కువ తనానికి నిదర్శనంఅని అన్నారు.ఇలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడితే తెలంగాణలోనే కాదు.. నీ కర్ణాటకలోనూ నిన్ను వ్యతిరేకిస్తారని అన్నారు.అవకాశం వచ్చినప్పుడల్లా బిజెపి నేతలు తెలంగాణ పట్ల అక్కస్సును వెళ్లగాక్కుతున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ.. ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తీరు బిజెపి పాలకులకు కంటగింపుగా కనపడుతుందా...? తెలంగాణ రాష్ట్ర ఎదుగుదల ఓర్వలేక పోతున్నారా అని ప్రశ్నించారు బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది ఎంపీలు, అందులోని ఇద్దరు కేంద్ర మంత్రులు.. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారన్నారు.

తెలంగాణ కోసం ప్రాణాత్యాగం వారిని.. ఉద్యమంలో జైలుకెళ్ళి, లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారుల త్యాగాలను బిజెపి ఇంత చులకనగా చూస్తుందా అని ప్రశ్నించారు.





# నల్లగండ్ల డివిజన్లో పర్యటించిన బీఆర్ఎస్ నాయకుడు రాగం హరిశంకర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గొలిదొడ్డి కేశవ్ నగర్ ప్రాంతంలో గతంలో స్థానికులు వీధి దీపాల సమస్యలను తెలియజేయగా, వెంటనే స్పందించిన బీఆర్ఎస్ నాయకత్వం పాడైన స్ట్రీట్ లైట్లను మరమ్మతు చేసి, కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.
ప్రస్తుతం ఆ స్ట్రీట్ లైట్ల పనితీరును పరిశీలించేందుకు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ డోర్ టు డోర్ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా ప్రజలు పించన్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలై ప్రజలకు సకాలంలో అందేవని, ప్రస్తుతం ప్రభుత్వం వాటి అమలులో విఫలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ప్రజలు, మాజీ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే తమ సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న రాగం హరిశంకర్ యాదవ్ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాయం, భీమరాజు, రవి కుమార్, సాయిరాం, ఈ. రమేష్, పి. రమేష్, మారుతి, గోపాల్, సాంబ, నర్సింహా, పి. శ్రీను, ఎం. నర్సింహా, ఎం. తిరుపతి, ఎం. తిమ్మయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

**దేవరకొండ నీలగిరి వార్త**

టీజీ ఈ జె ఎ సి రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీ ఈ జె ఎ సి నిర్ణయించిన కార్యాచరణలో భాగంగా, (శుక్రవారం) న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన ఈ నేపథ్యంలో రాష్ట్ర జేఏసీ నాయకులు, జిల్లా జేఏసీ నాయకులు తమ పరిధిలోని మండల కేంద్రాలు, డివిజన్ కేంద్రాలు మరియు జిల్లా కలెక్టరేట్ నందు నిరసన ప్రదర్శన విజయవంతం చేయాలి ఉద్యోగ ఉపాధ్యాయులు ఉదయం 10-30 గంటలకే నల్లా బ్యాడ్జ్‌లు పెట్టుకొనేట్లు ఏర్పాటు చేసుకోవాలి. ?నల్ల బ్యాడ్జీలు టీజీ ఈ జేఏసీ బ్యానర్ తో నిరసన ప్రదర్శననిర్వహించాలి అందరు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్సినర్స్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి టీజీఈ జెఏసి నల్గొండ జిల్లా





# ఆర్టిజన్ కార్మికుల సమ్మె కు మద్దతు ప్రకటించిన ఎన్ హెచ్ ఆర్ సి

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. కొండమల్లేపల్లి డివిజన్ కార్యాలయం వద్ద నిర్వాదికంగా జరుపుతున్న సమ్మె పదవ రోజుకు చేరింది . ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపడుతున్న కార్మికులను కలిసి వారితో సమస్యలను తెలుసుకొని మద్దతు ప్రకటించి మాట్లాడుతూ కార్మికులకు ఏపీఎస్ఈ బి రూల్స్ వర్తింపజేయాలని , 2026 వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయపరమైనటువంటి కోరికలను తీరుస్తూ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ ఉద్యోగులతోపాటు ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ ,రాష్ట్ర లీగల్ అడ్వైజర్ జున్ను దయ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది శెట్టి సత్యనారాయణ, వర్పు వెంకటేష్, గార్లపాటి శ్రీను ,అనిల్, పహీం ,మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# కొర్రతండాలో బడిబాట కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం కొర్రతండా లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహించారు .ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపించాలి అనే ఆలోచల మానుకోవాలని అన్నారు.మన ఉరి పాఠశాలను రక్షించుకోవాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ఉపద్యాయురాలు భాగ్యలక్ష్మి. జగదీష్. వార్డు సభ్యులు లక్ష్మీ ప్రశాంత్. సునీత బద్దు.అంగన్వాడీ టీచర్ కొర్ర బుజ్జి తదితరులు ఉన్నారు



# చింతల్ తండాలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

## ప్రజలకు వైద్య సేవలు

## సర్పంచ్ రమావత్ శారద

**పీఏ పల్లి దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం చింతల్ తండాలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను అత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రజల ఆరోగ్య శ్రేయస్సును కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో చింతల తండా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయ కార్యదర్శి ఇరిగి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ మెడికల్ క్యాంప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక నేతలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 20 వ ,వార్డులో జరుగుతున్న సిసి రోడ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు లతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ పనులు చాలా అద్భుతంగా జరుగుతున్నాయని ,ఈ రోడ్లు కనీసం 30 ఏళ్ల వరకు నాణ్యతతో ఉండే విధంగా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నప్పుడే రాజకీయాల్లో తిరిగి స్థానం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దిక్కు నాయక్, నారాయణ నాయక్, మున్సిపల్ ఏఈ రాజు తదితరులు ఉన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ జె యు అధ్యక్షుడిగా సొల్లేటి గోవర్ధన చారి నియామకం

**( యాదాద్రి భువనగిరి )నీలగిరి వార్తా**



తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ () యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా సొల్లేటి గోవర్ధన చారినీ నియమించినట్లు టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా కొత్త ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దిడ్డికాడి రాము, సంగిశెట్టి స్వామి దాస్, కోశాధికారిగా గుర్రం నరసింహ లను నియమించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు సొల్లేటి గోవర్ధన చారి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని, జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడుతూ టీఎస్ జేయు యూనియన్ను జిల్లాలో బలోపేతం చేస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా సొల్లేటి గోవర్ధన చారి నియామకం కావడం పై పలువురు జర్నలిస్టులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు...



# రైతులు ధాన్యంలో తాలు లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి

## జిల్లావ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 17**

మునగాల:మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లావ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పరిశీలించి రైతులు తప్పనిసరిగా ధాన్యంలో తాలు,తప్పలేకుండా, తేమశాతం 17 లోపు ఉండేలాగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాల్సిందిగా సూచించారు. వచ్చిన రైతులను సీరియల్ ప్రకారం రిజిస్టర్ నమోదు చేసుకుంటూ,ప్రతిరోజు తప్పనిసరిగా తేమశాతాన్ని పరీక్షిస్తూ, నాణ్యత తేమశాతం కలిగిన రైతుల ధాన్యాన్ని వెంటనే కాంటాలు జరిపి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి రాజు, ఆకుపాముల వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, సెంటర్ నిర్వాహకులు గోపి,రైతులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## కోదాడ ఆర్డీవో ఆఫీస్ వద్ద తెలంగాణ ఉద్యోగుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 17**

మునగాల:తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జంట కార్యాచరణ సమితి (టి.జి.ఈ.జె.ఏ.సి.) కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఎదుట టీఎన్జీవో అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 2వ పీఆర్సీ ని తక్షణమే అమలు చేయాలని, సిపిఎస్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈకార్యక్రమంలో పలు సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం చిరంజీవి, తీగల నరేష్, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, బంధం వెంకటేశ్వర్లు, ఆర్సి రెడ్డి,రామ నరసయ్య, బడుగుల సైదులు, పాండురంగాచారి, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.




# మాదిగల జనాభా ప్రకారం 11% ఎస్సీ రిజర్వేషన్ల వాటాన్ని ఇచ్చి అమలు చేయాలి

## యాతాకుల రాజన్న మాదిగ

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సూర్యపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్రంలో జనాభా కులగనన లో మాదిగలు 10.3% ఉన్నారని లెక్కలు తేల్చిందని గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆర్డినెన్స్ తీసుకొచ్చారని, ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసే ప్రక్రియలో మాదిగల జనాభా ప్రాతిపదికన మాదిగల వాటా 11% రావాలని ఆనాడే సామాజిక పరివర్తలు సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారని అన్నారు. మా వాటా తగ్గిస్తే ఊరుకునేది లేదని రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య బద్దంగా మా వాటా 11 శాతాన్ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు , బొజ్జ సైదులు మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్యప్రకాష్ ఆకారపు కొండలు, పందింటి నవీన్ కుమార్ , మొండి కత్తి గోపీచంద్ మాదిగ, చందుపట్ల జనార్ధన్ మాదిగ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**తాటికొల్ వాగులో అనుమతి లేదు ఇసుక తోడొద్దు**

**ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం**

**దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి**

దేవరకొండ నీలగిరి వార్త

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించినా లేదా మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టపరమైన చర్యలు తప్పవని దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామంలో ట్రాక్టర్ యజమానులు, గ్రామ పెద్దలతో ఆయన ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, తాటికొల్ వాగు నుండి ఇసుక తరలించడానికి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. అనుమతి లేని ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, యజమానులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ సంపదను కొల్లగొడితే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు.

**మైనర్ డ్రైవింగ్‌పై సీరియస్: తల్లిదండ్రులపై కేసులు**

రోడ్డు ప్రమాదాల నివారణపై మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని సీఐ తెలిపారు. పదిహేనేళ్ల లోపు పిల్లలకు ట్రాక్టర్లు లేదా ద్విచక్ర వాహనాలు ఇస్తే, ప్రమాదాలు జరిగినప్పుడు పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను కూడా బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేస్తామన్నారు.



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాటికొల్ గ్రామ పెద్దలు, యువకులు, ట్రాక్టర్ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, చట్టానికి లోబడి నడుచుకోవాలని సీఐ వారికి దిశానిర్దేశం చేశారు.

# కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్న కు సర్వత్రా ప్రశంసలు

**టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం**

నీలగిరి వార్త, సూర్యాపేట:

కుల గణన ద్వారానే సింహ భాగం ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని అనేక సందర్భాల్లో పాలకుల దృష్టికి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీసుకెళ్లారని, కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్న కు సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్న కృషివలనే పాలకులు కులగణను విడుదల చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లోని పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి శుక్రవారం టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ తో పాటు నాయకులు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యంగా తీసుకువచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృషిని బహుజన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని తెలిపారు. కులగణన ద్వారా వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చి, వారికి తగిన విధంగా విద్యా, ఉద్యోగులపరంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఈ అంశాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా సామాజిక న్యాయం సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటం వల్లే ఈ రోజు కులగణనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినాగానీ 60 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పూర్తిస్థాయి రిజర్వేషన్లు అమలు కాక అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాలే అధికారాన్ని చలాయిస్తూ బహుజన కులాల్ని ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని దయ్యబట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, ఉపాధ్యక్షురాలు వర్రె కవిత ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత, ఆత్మకూరు ఎస్ మండలాధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండలధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, కుంభం వెంకన్న యాదవ్, సూపర్ సైదులు, వెంకటేష్, నేలచర్ల మధు ప్రజాపతి, లింగాల సైదులు, ఛాంప్లా, ఉపేందర్, బోడపట్ల మధు గౌడ్, వెంకన్న, రఘు మోహన్, గట్టు గోపి, సుమన్, దీప మాల, మహేష్, తదితరులు పాల్గొన్నారు



# మైనంపల్లి గ్రామంలో హెల్మెట్ పై అవగాహన

**హెల్మెట్ ఉంటేనే ఊరిలోకి రావాలి హెల్మెట్ తోనే గ్రామం నుండి వెళ్లాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు నూతన ఆలోచన**

**హెల్మెట్ కొనుక్కోలేని వారికి ఉచితంగా అందించిన సర్పంచ్**

**ప్రాణాలు పోతే తిరిగి రావు**

**జాగ్రత్తలు పాటించాలి ప్రాణాలను కాపాడుకోవాలి**

**మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్**

దేవరకొండ నీలగిరి వార్త

హెల్మెట్ ధరించి తమ గ్రామంలోకి రావాలని హెల్మెట్ తోనే తమ గ్రామం నుండి వెళ్లాలని ఒక కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు మండలంలోని మైనంపల్లి గ్రామ సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం ప్రభుత్వంతో పాటు పోలీస్ యంత్రాంగం అనేక కార్యక్రమాలను చేపడుతుంది. దీంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా హెల్మెట్ ధరించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు చనిపోతున్నారని గుర్తించి ఇటీవల డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు, సిఐ వెంకట్ రెడ్డితో అవగాహన సదస్సును నిర్వహించారు. ఆ అవగాహన కార్యక్రమం అనంతరం శుక్రవారం నుండి ఈ విధమైన టువంటి నిర్ణయాన్ని తీసుకున్నారు మైనంపల్లి గ్రామంలో నో హెల్మెట్ నో ఎంట్రీ హెల్మెట్ లేకుండా మా గ్రామానికి రాకండి హెల్మెట్ లేకుండా మా గ్రామం నుంచి వెళ్ళకండిరోడ్డుప్రమాదాలను నివారించండి అని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. మైనంపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా వెళ్తున్న వారికి హెల్మెట్ ను అందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబెడ్కర్. మాజీ ఉప సర్పంచ్ వెంకట్. ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. జగదీష్. అంగన్వాడీ టీచర్ కమిలి. లచ్చి. బుజ్జి. కలమ్మ. ఆశ కార్యకర్త ధనమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.






# ఐకేపీ(ఇందిరా క్రాంతి పథకం) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:

రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు

కల్పించాల న్నారు .సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొప్పుల వేణారెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలి అని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ 500 బోనస్ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపాముల సుధీర్, ఉప సర్పంచ్ ఉయ్యాల ఆదినారాయణ, పాలకవర్గ సభ్యులు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కుంట్ల వెంకట్ నాగిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుమలరావు, అబ్దుల్ కరీం, బైరు నాగరాజు, కాంగ్రెస్ ఏలుగూరి వీరయ్య, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, పిండిగ విజయ్, గార్లపాటి వెంకట్ రెడ్డి, రాపర్తి నాగరాజు, బంధం విష్ణు నాని, గ్రామ పెద్దలు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీకూలీలకు రోజు 600 రూపాయల కూలి చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు డిమాండ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 17

మునగాల: మునగాల మండల పరిధిలోని, కోదండరామాపురం గ్రామంలో జాతీయ ఉపాధిహామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీలకు రోజుకు 600 రూపాయలకు చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలోని కోదండరాంపురం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి ఆయన కూలీల ఉద్దేశించిమాట్లాడారు, ఈసందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యవసాయ కూలీలకు రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని ఉన్నప్పటికీ అది అమలు జరగట్లేదని ఆయన అన్నారు వేసవిలో తీవ్రమైన ఎండల్లో కష్టపడి పని చేస్తున్న సరైన వేతనం చెల్లించట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వేసవిలో అదనపు కూలి ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం దాని అమలు జరపట్లేదని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీచట్టములో ఉన్న మౌలిక అంశాలను తీసివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ చట్టరక్షలకు కూలీలు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన





# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మర్రిగూడ నీలగిరి వార్త ఏప్రిల్ 17:

ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో శివన్నగూడ, కేబిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దారు జక్కర్తి శ్రీనివాస్ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామదాసు మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య సీఈవో బండి మధుకర్ మాజీ డైరెక్టర్లు సిబ్బంది రైతులు తదిపారులు పాల్గొన్నారు.



# సి ఓ ఈ సెట్ హాల్ టికెట్ డౌన్లోడ్ ఈనెల19 న

దేవరకొండ నీలగిరి వార్త

టీజీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ సిఓఈ సిఈటి-2026 ఎగ్జామ్ షెడ్యూల్ తేదీ 19-04-2026 రోజు ఉదయం 10:00 గం నుండి 1:00 గంటల వరకు ఉంది కావున అప్లై చేసిన విద్యార్థులందరూ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోగలరని టీజీటీడబ్ల్యూ జేసీ సి ఓ ఈ గురుకుల ప్రిన్సిపాల్ ఎస్బి రమాదేవి తెలిపారు. సైట్లో హాల్ టికెట్స్ విడుదల చేశారు. విద్యార్థులు ఎగ్జామ్స్ ముందు రోజే సెంటర్ అడ్రస్ తెలుసుకోగలరు. విద్యార్థులు ఎగ్జామ్ రోజు ఉదయం 9:00 గంటలకు సెంటర్ కు చేరుకోగలరు.

# కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు.

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తెలంగాణ ఏర్పాటుపై లోక్‌సభలో డిలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చలో, తెలంగాణ ఏర్పాటును "బ్రిటిష్ వారు భారత్–పాకిస్థాన్‌ను విభజించినట్లుగా ఉందని కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఖండించారు..తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర విభజనను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..లోక్ సభ సాక్షిగా ఆయన మాట్లాడిన మాటల తెలంగాణ సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు..తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మాటలను తేజస్వి సూర్య వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు...

# అర్ధరాత్రి వెళలో దొంగలు హల్చల్.

## దొంగలు ను పట్టుకున్న గొర్రెల కాపరులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామం లో గొర్రెల కాపరులు అప్రమత్తతతో దొంగల ఆట కట్టించారు. గురువారం అర్ధరాత్రి గొర్రెల మందల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను గమనించిన కాపరులు, చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. వారిని గ్రామస్తులు పోలీస్ లు కు అప్పగించారు...వారి పై కేసు నమోదు చేశారు...

# యూనివర్సిటీ పీజీ కాలేజ్ లో స్వచ్ఛభారత్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ క్యాంపస్ లో ఉన్న చెత్తను తొలగించారు. దాదాపు 200 మంది విద్యార్థులు నూతన ఉత్సాహంతో ఎండను సైతం లెక్కచేయకుండా పేరుకుపోయిన చెత్తను తీసివేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ చదువుకున్న విశ్వవిద్యాలయం ఆహ్లాదకరంగా ఉన్నప్పుడే విద్యార్థికి ప్రశాంత దొరుకుతుందని ప్రశాంతమైన వాతావరణశీ ఉన్నప్పుడే విద్యార్థి సృజనాత్మక ఆలోచన విధానం ఏర్పడుతుందని అందుకే చదువుకునే పరిసర ప్రాంతాలను ఎవరికి వారే శుభ్రంగా ఉంచుకోవాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. నేటి యువత శారీరక శ్రమ లేకపోవడం వల్ల దృఢంగా ఉండకపోవడం వల్ల అనేక రుగ్మతలకు గురికావాల్సి వస్తుందని ఇలాంటి శారీరక శ్రమ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వ్యక్తిగతంగా విద్యార్థి మంచి ఫిట్నెస్ ఉండటంతో పాటు సమాజానికి తను చేసిన శ్రమ వాళ్ళ ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ స్వచ్ఛభారత్ ప్రోగ్రాం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో డాక్టర్ వా రవీందర్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ మల్లేష్ , డాక్టర్ రమాదేవి, డాక్టర్ వీరేందర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ రాంబాబు, డాక్టర్ దేవజి నాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సరిత, శ్రీమతి రజిత, డాక్టర్ నవీన్, డాక్టర్ శంకర్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఓరుగల్లులో కమలానంద భారతి స్వామిజీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పూజ్యశ్రీ కమలానంద భారతి స్వామిజీకి వరంగల్ మహా నగరం లో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం మధ్యాహ్నం వరంగల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ కమలానంద భారతి స్వామిజీకి వరంగల్ నగరం లోని రాంకీ ఎన్ క్లేవ్ వద్ద గల హన్స కాకతీయ అపార్ట్మెంట్ ప్రాంగణంలో వేద బ్రాహ్మణులచే పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు శర్మ ఆధ్వర్యంలో పోలా పశుపతినాథ్, కవిత దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోలా నటరాజ్, శార్వాణి, పోలా గణేష్, రమా, కుక్కడపు శ్రీనాథ్, అల్లోజు వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ సంజీవ, పడిశాల ఓంప్రకాష్, సుజాత, రామ శ్రీనివాస్, కవిత, శ్రీరాం శివాజీ, ఎర్రం శ్రీనివాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రవీంద్ర భారతీ లో ఠయ్యాల శ్రీధరాచార్యులకు రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో సత్కారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ కు చెందిన ప్రముఖ వ్యాఖ్యాత గాయకులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత -2023 ఠయ్యాల శ్రీధరా చార్యులను రోజాక్రియేషన్స్ సత్కరించింది.తెలంగాణ భాషా సాహిత్య సాంస్కృతిక శాఖ సహకారముతో రవీంద్ర భారతీ లో రోజాక్రియేషన్స్ సంస్థ ప్రపంచ హాస్య చక్రవర్తి చార్లీ చాప్లిన్ 137వ జయంతి సందర్భములో నిర్వహించిన కార్య క్రమంలో వ్యాఖ్యాత గా వ్యవహరించిన ఠయ్యాలను సన్మానించింది. కార్య క్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఉప సభాపతి డాక్టర్ బండా ప్రకాష్,విశిష్ట అతిధి సిని నటులు శివారెడ్డి ,గౌరవ అతిధి ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు తదితరులు శ్రీధరా చార్యుల నుసన్మానించి అభినందనలు తెలిపారు. రోజా క్రియేషన్స్ అధినేత ఆలేటి శ్యాం సుందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమం లో గౌరవ అతిధులుగా సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ,సినీ,రాజకీయ,టి.వి రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గోన్నారు.చిన్నారులు చేసిన నృత్యాలు కనువిందు చేశాయి.అతిధులు చార్లీ చాప్లిన్ కారణ జన్ముడు అని నవ్వించడం కోసమే పుట్టాడని తెలియ చేస్తూ రోజా క్రియేషన్స్ ఇటువంటి కార్యక్రమాలుగత ముప్పయి సంవత్సరాలుగా సామాజిక సాంస్కృతిక రంగాలలో చేస్తున్న సేవలను గుర్తుకు తెస్తు సంస్థ అధినేత ఆలేటి శ్యాం సుందర్ ను అభినందించారు. ఆతిధుల తో పాటు విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని రోజా క్రియేషన్స్ ఈ సందర్భంగా సత్కరించింది. కార్య క్రమానికి వ్యాఖ్యాత లుగా హిమశ్రీ,ఠయ్యాల శ్రీధరా చార్యులు వ్యవహారించారు.



# బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దగ్ధం.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణా విభజన పై పార్లమెంట్ లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వాన్ని కించపరిచే విధంగా పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య మాట్లాడడం సిగ్గుచేటన్నారు.బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఆయన మాటలను ఖండించలేదని వారువిమర్శించారు.తెలంగాణా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన తేజస్వీ సూర్య ఆయన మాటలను వెనక్కు తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకురి నాగరాజు మండల నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ,మామిడి వెంకన్న,పసుపులేటి ఉపేందర్,అడపాల రామారావు,ఐతనబోయిన శ్రీను,సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, రాయపూడి రామారావు, బోయిన వేణు,దుడ్డేల పవన్,కుక్కల నరేష్,నాయకులు తోట వాసు,కోడిరెక్క వినోద్ తదితరులు పాల్గొన్నారు....



# అంగన్వాడీలు సృజనాత్మకతకు వేదికలు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

రాజన్న సిరిసిల్ల జిల్లా అంగన్వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారానికే పరిమితం కాకుండా బాలల సృజనాత్మకతను వెలికితీసే విజ్ఞాన కేంద్రాలుగా మారుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలోని గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సృజనాత్మక కృత్యాలను వారు స్వయంగా పరిశీలించి, పిల్లల ప్రతిభను అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడి లేని, ఆహ్లాదకరమైన బాలల స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు నేర్పించడం ద్వారా వారిలో నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఆటపాటలు, కృత్యాల ద్వారా విద్యను అందించడం వల్ల పిల్లల మేధో వికాసం వేగంగా జరుగుతుందని అన్నారు.మనిషి జీవితంలో మొదటి 1000 రోజులు మేధోవికాసానికి అత్యంత కీలకమైనవని, ఈ దశలో పిల్లలకు సరైన పోషణతో పాటు ఆహ్లాదకరమైన విద్యను అందించడం వల్ల వారికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించిన వారమవుతామని అన్నారు.



# సమగ్ర సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా జీఐఎస్ హబ్ రూపకల్పన: సీడీఎంఏ డా. టి.కే. శ్రీదేవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల సమాచారాన్ని ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడానికి సమగ్ర జీఐఎస్ హబ్ రూపకల్పన చేస్తున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరేట్ కమిషనర్ డా. టి.కే. శ్రీదేవి తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్ హోటల్‌లో జీఐఎస్ హబ్ రూపకల్పనపై నిర్వహించిన సమావేశంలో డీటీసీపీ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని, ఈ ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేసే దిశగా మున్సిపల్ కమిషనర్లకు మార్గదర్శకాలు అందించారు.ఈ సమావేశానికి నగరం నుంచి జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరయ్యారు. అలాగే జీహెచ్ఎంసీ, ఖమ్మం, జగిత్యాల, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు సంబంధించిన పన్నుల చెల్లింపులు, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సమాచారాన్ని జీఐఎస్ మ్యాపింగ్ సాంకేతికతతో సమగ్రంగా అనుసంధానం చేసి 3డీ మ్యాపింగ్ రూపంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.జీఐఎస్ హబ్ రూపకల్పనలో భాగంగా డాష్‌బోర్డ్‌లో అందుబాటులో ఉండే సమాచారం, అనుసరించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టును ముందుగా ట్రయల్ ప్రాతిపదికన అమలు చేసి, విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు విస్తరించనున్నట్లు తెలిపారు.జిడబ్లుఎంసి నుండి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ తో పోలుస్తావా...

**బోధన్, ఏప్రిల్ 17, నీలగిరి వార్త ప్రతినిధి.**

మన తెలంగాణ ఏర్పాటును తెలంగాణ ఉద్యమకారులను మరియు తెలంగాణలోని నాలుగు కోట్లుతెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ తో పోలుస్తావా...




మన తెలంగాణ ఏర్పాటును తెలంగాణ ఉద్యమకారులను మరియు తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలను చులకనగా మాట్లాడిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై నిజామాబాదు పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏత్తోండ రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది నిన్న పార్లమెంట్లో తెలంగాణ విభజన విషయం

భారత్ పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడిన బిజెపి ఎంపి తేజస్వి సూర్య పై పార్లమెంట్లో ఇటువంటి వాఖ్యలు ప్రజా సామరస్యాన్ని దెబ్బతీయడానికి మరియు ప్రాంతీయ కలహాలను పెంచడానికి అవకాశాలు ఇస్తాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ప్రజలను చులకనగా మాట్లాడిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై నిజామాబాదు పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏత్తోండ రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది నిన్న పార్లమెంట్లో తెలంగాణ విభజన విషయం భారత్ పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడిన బిజెపి ఎంపి తేజస్వి సూర్య పై పార్లమెంట్లో ఇటువంటి వాఖ్యలు ప్రజా సామరస్యాన్ని దెబ్బతీయడానికి మరియు ప్రాంతీయ కలహాలను పెంచడానికి అవకాశాలు ఇస్తాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరసన ప్రదర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ మరియు కో చైర్మెన్ సమర సేన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం రోజు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ మరియు కో చైర్మెన్ సమర సేన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లులు మరియు పిఆర్సి ఈహెచ్ఎస్ ఉద్యోగుల సమస్యల మీద ఈరోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశీలగులుగా విచ్చేసిన రాష్ట్ర లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వవలసిన రెండో పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న అన్ని డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల అన్ని రకాల బెనిఫిట్స్ను ప్రభుత్వం త్వరగా మంజూరు ఇవ్వాలని లేని ఎడల ప్రభుత్వం ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్యన దూరం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఉద్యోగుల హెల్త్ కార్డులను వెంటనే పూర్తి చేయాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంలో ఇట్టి విషయాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచిన సంగతిని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్ జిల్లా టీజీఓ కార్యదర్శి సయ్యద్ జబి, శ్రీకాంత్, రియాజ్, సాగర్ అన్ని సంఘాల యూనియన్ బాధ్యులు మరియు ఉపాధ్యాయులు పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

ధర్నా కార్యక్రమం అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.నగేష్ ని కలిసి వినతిపత్రం అందచేయడం జరిగింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# విద్యలో ప్రతి విద్యార్థి నైపుణ్యం సాధించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎవ్రీ చైల్డ్ రీడ్స్ పఠనంలో గణనీయమైన పురోగతి**

**ఇండిపెండెన్స్ డే నాటికి లక్ష్యాన్ని అధిగమించాలి**

**ముదిగొండ పాఠశాల "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్"లో జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (ముదిగొండ), నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 17:**

ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12–13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభంచిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, పాదచారులు మరియు పట్టణ ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో ఘనంగా ప్రారంభమైన ఐటిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఆధ్వర్యంలో ప్రముఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ మెగా టోర్నమెంట్‌ను 18వ వార్డు కౌన్సిలర్ కొండ శేఖర్, ఐటిఎఫ్ ఫౌండర్ మెంబర్స్ అయిన ప్రముఖ దర్శకులు, నటులు బుర్ర నటరాజ్ గౌడ్ మరియు ప్రముఖ కళాకారులు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ) కలిసి ప్రారంభించారు. ప్రతి ఏటా వార్షికోత్సవాల సందర్భంగా మహిళలకు ప్రాధాన్యతనిస్తూ బోనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది పురుష కళాకారులలో నూతనోత్సాహం నింపేందుకు రాష్ట్రవ్యాప్త టోర్నీని చేపట్టినట్లు ఫౌండర్ మెంబర్ మారం ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటిఎఫ్ కళాకారులను ఆరు జట్లుగా విభజించి, ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజుల పాటు పోటీలు నిర్వహించనున్నారు ఐబీపీ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ క్రీడా సంబరంలో సుమారు 250 మంది కళాకారులు పాల్గొంటున్నారని, వారికి అన్ని వసతులు కల్పించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలకు ప్రైజ్ మనీతో పాటు మెడల్స్, కప్పులను అందజేయనున్నారు. కళాకారుల మధ్య ఐక్యతను పెంపొందించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కౌన్సిలర్ కొండ శేఖర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీక్, పిఎల్ రెడ్డి, రంగు అనిల్, ఎరుపుల దేవయ్యలతో పాటు ఆర్గనైజర్లు శీలం విజయ్ యాదవ్, కత్తెరపాక శ్రీనివాస్, గంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ టోర్నమెంట్‌ను తిలకించాలని ఐటిఎఫ్ ప్రతినిధులు కోరారు.



# కరీంనగర్ లో నీటి కోసం ప్రజల తిప్పలు.

**ఎండలు తీవ్రం కావడంతో ఎండుతున్న బోర్లు**

**ప్రతిరోజు నల్లానీరు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలి**

**ప్రజల నీటి కష్టాలు పట్టించుకోని నగర మేయర్**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి 4**

కరీంనగర్ నగరంలో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి బాధలు తీర్చాల్సిన మేయర్ ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు శుక్రవారంఒక ప్రకటనలో విమర్శించారు.

ఎండాకాలం మొదలై తీవ్రంగా ఎండలు కొడుతున్న దృశ్య మానేరు డ్యామ్ లో నీటి కొరతతో చాలామంది నగర వాసుల బోర్లు ఎండిపోతున్నాయని నగర పాలక సంస్థ ఇవ్వాల్సిన నల్ల నీరు రెండు రోజులకు ఒకసారి గంట కూడా ఇవ్వకపోవడం వల్ల నగరములోని డ్యామును అనుకుని ఉన్న కోతిరాంపూర్, కట్టారాంపూర్,హనుమాన్ నగర్,తిరుమల నగర్, అలకాపురి, పోచమ్మ వీధి, లక్ష్మీ నగర్,గణేష్ నగర్, భగత్ నగర్,రామచంద్రాపూర్ కాలనీ, సప్తగిరి కాలనీలు
నీటి కష్టాలు ఎదుర్కొంటున్నాయని నల్ల నీటిపై అధికారులతో రివ్యూ పెట్టి ఎక్కడెక్కడ నీటి అవసరాలు ఉన్నాయో పర్యవేక్షణ చేపించి నల్లా నీరు ఇవ్వాలని, వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మానేర్ డ్యామ్ కు ఆనుకుని ఉన్న ఇలాంటి కాలనీలే ఇంత ఇబ్బంది ఎదుర్కొంటున్నాయి అంటే నగరం మొత్తం ఏ విధంగా నీటి కష్టాలు ఎదుర్కొంటుందో అర్థం అవుతుందన్నారు.

ఎండలు తీవ్రంగా ఉండడంతో నీటి వాడకం ఎక్కువ అవుతుందని ఇప్పుడే ఇలాగే ఉంటే మే నెలలో పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.మానేర్ డ్యామ్ కు మిడ్ మానేరు నుండి ఐదు టీఎంసీల నీరు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తెప్పించుటకు నగరపాలక సంస్థ మేయర్ ప్రయత్నం చేయాలన్నారు.

వెంటనే నగర మేయర్ నల్ల నీటిని ప్రతి ఇంటికి ప్రతిరోజు కనీసం ఒక గంట వచ్చేటట్లు ప్రణాళిక చేయాలని లేనిపక్షంలో నగర వాసులు తిరుగుబాటు



## ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమం లో భాగంగా తాడ్వాయి ఉగ్రవాయి

### ప్రమాద స్థలాలపై సమగ్ర విశ్లేషణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న తాడ్వాయి మరియు ఉగ్రవాయి ప్రాంతాల్లో ప్రమాదాల కారణాలపై జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమం లో భాగంగా సమగ్ర విశ్లేషణ నిర్వహించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన చర్యలపై అధికారులు చర్చించారు. ముఖ్యంగా రహదారి పరిస్థితులు, హెచ్చరిక సూచికల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు, మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్, సదాశివనగర్ సీఐ సంతోష్, ఆర్ ఌ బీ ఈఈ మోహన్ తదితర రవాణా, పోలీస్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.





# రామన్నపేట అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పోషణ పక్వాడ కార్యాచరణ ప్రణాళికఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజార్ నిర్మల ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం ముఖ్య అతిథిగా సర్పంచ్ కవిత రెడ్డి తల్లి-బిడ్డల మధ్య పరస్పర అనుబంధాన్ని పెంపొందించడం, మరియు పిల్లలలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం. తల్లి-బిడ్డ పరస్పర సంభాషణల ప్రదర్శన)లితల్లి-బిడ్డల మధ్య ఆరోగ్యకరమైన సంభాషణలు, ఆటల ద్వారా అభ్యసన పద్ధతులను ప్రదర్శించాలి. ఆహారం తినిపించే సమయంలో పిల్లలతో మాట్లాడటం, ఇంట్లో అందుబాటులో ఉన్న వస్తువులతో ఆడుకోవడం వంటి వాటిని ప్రోత్సహించాలి. తండ్రులు మరియు సంరక్షకుల భాగస్వామ్యం మనంపిల్లల ఎదుగుదలలో తండ్రులు మరియు కుటుంబ సభ్యుల పాత్రను వివరిస్తూ, వారిని ఈ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా భాగస్వాములను చేయాలి. కథలు చెప్పడం మరియు భాషా అభివృద్ధి పిల్లలలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి పిక్చర్ కార్డులు, రైమ్స్ మరియు కథలను ఉపయోగించి సంభాషించేలా ప్రోత్సహించాలి. పిల్లలు తిరిగి చెప్పేలా మరియు స్పందించేలా శిక్షకులు కృషి చేయాలి తల్లిదండ్రులకు వివరించాలి. అంగన్వాడీ కేంద్రాలలో తల్లులు, తండ్రులు మరియు సంరక్షకులను క్రియాశీలకంగా భాగస్వాములను చేయాలి సమన్వయం: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ , విద్యా శాఖ మరియు ఆరోగ్య శాఖల సహకారంతో నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షబానా అంగన్వాడి టీచర్ రాధిక బాలంతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ భారీ ర్యాలీ.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ ఉప మండలం లో ఈనెల 18న తలపెట్టిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రోజున అలుగునూరు నుండి కొత్తపల్లి వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టారు. సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తిమ్మాపూర్ ఉప మండలం పరిధిలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల హిందూ సమ్మేళనాన్ని 18వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. హిందువుల ఐక్యత కోసం తలపెట్టిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఉప మండలం పరిధిలోని ఆయా గ్రామ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ అనంతపద్మనాభ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇట్టి హిందూ సమ్మేళన వేడుకల నిర్వాహన జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల సందేశాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వ పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి”

**ఈనెల 19న నెమ్మికల్ లో జరిగే జిల్లా రైతుసంఘం మహాసభను జయప్రదం చేయండి**

**రైతులకు పూర్తిస్థాయిలో నిరందించే విధంగా చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 17**

మునగాల: మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలోశ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వ పై న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతాంగానికి పూర్తి స్థాయి లో నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో రైతుసంఘం మండలమహాసభ చందా చంద్రయ్య, అధ్యక్షతనజరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాం సాగర్ ఆయ కట్టు కు సక్రమంగా నీరు రాక ఈవేసంగిలో వరి పంటలు ఎండిపో యాయని,ఆవేదనవ్యక్తం చేశారు,గత రెండు సంవత్సరాలుగా కా ల్వ చివరి భూములకు, సాగు నీరే అందటం లేదన్నారు.కాల్వ పరధిలోని రైతులకు సరైన పంటలు పండక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.జిల్లాలో,వివిధ ప్రాంతాల్లో రైతులు పండించిన వరిపంటలను ప్రభుత్వం పూర్తి స్ధాయిలో కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతులఖాతాల్లో,డబ్బు జమచేయాలని సూచించారు.యూరియా యాప్ తో రై తాంగం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని చెప్పారు.ప్రభుత్వంఈవిధానాన్ని తొలగించి పాతపద్ధతి నే కొనసాగించాలన్నారు. రైతుభరోసా పధకం అమలులో రాష్ట్ర ప్రభుత్వంవి ఫలమైందని విమర్శించారు.రైతాంగానికి సకా లంలో పెట్టుబడి సహాయం అందటంలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతువ్యతిరేక విధానాలుఅవలం భిస్తుందని ఆరోపించారు.గతంలో ప్రధాని మోదీ తెచ్చిన రైతువ్యతి రేక నల్ల చట్టాలను నిరసిస్తూ రైతులు తీవ్ర ఆందోళనలు చేపట్టారని,గుర్తు చేశారు.రైతులు చేపట్టినఉద్యమాలకు కేంద్రం తలొగ్గి వాటిని ఉపసంహరించుకొని, వెనక్కుతగ్గిందన్నారు.కేంద్రంప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించటంలేదని విమర్శించారు.ఎరువులు క్రిమీసంహారక మందులు ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఫలితంగానానాటికి రైతు కు



ఫలితంగా నానాటికి రైతుకు వ్యవసాయం గిట్టుబాటు గాని పరిస్థితి నెలకొందన్నారు,పెరిగిన రైతుల ఆత్మకులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న నెమ్మికల్ లో జరిగే జిల్లా రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు,అనంతరం రైతు సంఘం మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, ఎన్నికయ్యారు, ఈ మహాసభలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా,జూలకంటి విజయలక్ష్మి, రైతుసంఘంమండలఅధ్యక్ష కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, పార్టీ నాయకులు దేవరం వెంకటరెడ్డి, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జూలకంటి కొండారెడ్డి, గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, మండవ వెంకటాద్రి, పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని తండలో ఘనంగా కూరగాయల విత్తనాల పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని దేవుని తండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు భూక్యా గబ్బర్ సింగ్ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి హెచ్ఓ లోకేష్ మరియు అగ్రికల్చర్ ఆయిల్ ఫామ్ అధికారి నాగరాజు పాల్గొన్నారు విత్తనాలు అందుకున్న వారిలో రైతులు అజ్మీర రాజు, బాదావత్ రాజు నునావత్ రవి, అజ్మీరా తిరుపతి, భానోత్ జగమంల్, భానోత్ మహేష్ తో పాటు పలువురు మహిళా సోదరీమణులు ఉన్నారు. ఈ సందర్భంగా గబ్బర్ సింగ్ మాట్లాడుతూ, రైతులకు ఇలాంటి అవకాశాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లులో ఓబీసీ కోటా తేల్చాల్సిందే.

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 17**

మునగాల:?పార్లమెంటు ఉభయ సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అందులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటాను కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు సంఘం నాయకులు ఢిల్లీకి తరలివెళ్లారు. తెలంగాణ బీసీ సంఘాల కమిటీ పిలుపు మేరకు శు క్రవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి మున్నూరు కాపు సంఘం ప్రతినిధుల బృందం ‘చలో ఢిల్లీ’ కార్యక్రమానికి పయనమైంది. కోదాడ నుంచి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు తరలి వెళ్లి ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లను తాము స్వాగతిస్తున్నామని, అయితే అందులో ఓబీసీ వర్గాలకు చెందిన మహిళల వాటా ఎంతో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు సబ్-కోటా కేటాయించకుండా బిల్లును ఆమోదించడం వల్ల వెనుకబడిన వర్గాల మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం జరగాలంటే ఓబీసీ రిజర్వేషన్ల శాతంపై స్పష్టమైన ప్రకటన వచ్చిన తర్వాతే బిల్లును చట్టంగా మార్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీ పయనమైన వారిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి కీలక నాయకులు, మహిళా



ప్రతినిధులు ఉన్నారు. ఈ పోరాటం కేవలం రిజర్వేషన్ల కోసమే కాదని, బీసీల రాజకీయ ఉనికిని చాటుకోవడానికేనని వారు స్పష్టం చేశారు.

# మాజీమంత్రి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన డిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**పాల్గొన్న డాక్టర్ వంగపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు జిన్నారెడ్డిని ప్రజాభవన్లో కలిసి మే నెల రెండవ తేదీన త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో జరగబోయే శాంతి పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు డిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు లత , సామ ప్రశాంతి, లక్ష్మి ,శకుంతల తదితరులు . కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శాంతి పురస్కారాలకు డాక్టర్ చిన్నారెడ్డి గారిని ఆహ్వానించడం డి ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అభినందనీయులని ఇంత మంచి కార్యక్రమానికి అందరూ వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సినీ ప్రొడ్యూసర్ సామ శ్రీధర్, మీసేవ నిర్వాహకుడు గ్రంథం వెంకట నాయుడు ప్రముఖ సామాజిక కార్యకర్త టైగర్ శకుంతల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించండి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



జనపాల వెంకటయ్య రాష్ట్ర కన్వీనర్ రికగ్నైజేడు పండిత పరిషత్ 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల అందరికీ బకాయిలు వెంటనే చెల్లించి, పెన్షనర్ల చావులు ఆపాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ పెన్షనర్లకు బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించకుండా మొండి చేయి చూపింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని 25నెలలు గడిచిన ఏ ఒక్కరికి పూర్తి బకాయిలు చెల్లించక పోవడం అత్యంత దారుణమని రికగ్నైజేడు పండిత పరిషత్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ జనపాల వెంకటయ్య అన్నారు . పెన్షనర్లు దాచుకున్న డబ్బులు రాకపోవడం వల్ల తీవ్ర మనోవేదనకు గురై ఆరోగ్యాలు చెడిపోయి ఆసుపత్రిలో పాలై చనిపోతున్నారు ,ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చావులను ఆపాలి. ఆగాలంటే వెంటనే బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి. పెన్సెనర్లు మనోవేదనకు గురై ఇప్పటివరకు 250మంది పెన్సెనర్లు చనిపోయినారు. ఇప్పటికైనా సీఎం గారు స్పందించాలి. నిన్నటి రోజున కూడా ఒక పెన్షనర్ చనిపోయాడు. ఇలా కాలయాపన చేయడం రోజురోజుకు రిటైర్ ఎంప్లాయిస్ మరణాలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వానికి ఇది మంచిది కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇష్టపడి అధికారములోకి తెచ్చుకున్నందుకు పెన్సెనర్ల బకాయిలు చెల్లించక పోవడం ప్రభుత్వ వైఖరి ఏంటో అర్థం కావడం లేదు. కోరి తెచ్చుకున్న ప్రభుత్వం పెన్షనర్లకు తలకొరివిగా తయారైంది. ఇప్పటికైనా పెన్షనర్ల చావులు ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మూడు డిఏలు ప్రకటించిన ప్రభుత్వమే వాయిదాలలో చెల్లిస్తామని 17, 28 ,30, వాయిదాలలో ఇస్తామని చెప్పి మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన వారికి ఇప్పటివరకు ఒక వాయిదా కూడా చెల్లించకపోవడం అమానుషం .మార్చి 2024 నుండి రిటైర్డ్ ఐనా వారికి. డీఏ ఏరియర్స్ నెలవారీగా వెంటనే చెల్లించాలని , రికగ్నైజేడు పండిత పరిషత్ రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కన్వీనర్ జనపాల వెంకటయ్య అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో మా డబ్బులు మాకు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. కోర్టు తీర్పు చెప్పిన ప్రభుత్వం మా డబ్బులు చెల్లించడం లేదు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అంటూ మరి మూసి సుందరీకరణ ,ఫుట్బాల్, అందాల పోటీలు, ఫ్యూచర్ సిటీ ,ఇవన్నీ కట్టడానికి మరి డబ్బులు ఎక్కడివి. ప్రభుత్వాన్ని ఉచితాలు మేము అడగడం లేదు ,మా డబ్బులు మాకు ఇవ్వాలి. పెన్షనర్ల చావులు ఆగాలంటే పెన్షనర్లు దాచుకున్న డబ్బులు ఏక మొత్తంలో చెల్లించి పెన్షనర్ల చావులు ఆపాలని రాష్ట్ర కన్వీనర్ జనపాల వెంకటయ్య ప్రభుత్వాన్ని నిరసన కార్యక్రమంలో భాగంగా మరొకసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు దాటిపోయిన డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వానికి మంచిది కాదని జనపాల వెంకటయ్య అన్నారు. అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టో మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు నెలలకు విఆర్సి సిపిఎస్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు కానీ అటువంటి హామీలు ఇంతవరకు నెరవేరలేదు. మీరు ఇచ్చిన హామీలు మీరు నెరవేర్చుకుంటే కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుంది. తెలంగాణ జాక్ పిలుపుమేరకు రాజ న్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్ లు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. ఆర్యుపిపిటిఎస్ రాష్ట్ర విశ్రాంత కన్వీనర్ జనపాల వెంకటయ్య,ధర్మయ్య, చక్రపాణి, భూమయ్య, రవీందర్, బి తిరుపతి తదితర ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రామరెడ్డి మండలంలోని పోషనిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు.ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా ఖచ్చితంగా కొలవాలని ఆయన ఆదేశించారు. తూకం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అనంతరం సన్న దాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నిల్వ సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, డి సి ఓ రామ్మోహన్, ఎమ్మార్వో సుమలత, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









# కాలనీవాసులు మున్సిపాలిటీ సిబ్బంది గా మారి డ్రైనేజీలు క్లీన్ చేసుకుంటున్నా వైనం.

హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 17 నీలగిరి వార్త





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని 7వ వార్డు లో మున్సిపాలిటీ సిబ్బంది గా మారిన కాలనీవాసులు. కౌన్సిలర్ కు డ్రైనేజీలు సరిగా లేక కంపు కొడుతుంది. వాసనకు తట్టుకోలేక ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుంది అని పలుమార్లు చెప్పిన కూడా అతను పట్టించుకోబోయే సరికి ఇంటిముందు ఎవరికి వారే డ్రైనేజీలు క్లీన్ చేసుకున్నారు.మున్సిపాలిటీ ఎలక్షన్ల సమయంలో పోటీ చేసిన సభ్యులందరికీ డ్రైనేజ్ సమస్యల గురించి తెలియజేసిన కాలనీవాసులు. మేము గెలవగానే డ్రైనేజీలన్నీ అతి త్వరలో క్లీన్ చేసి పరిశుభ్రంగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు.

## జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలకు డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..

### - పేదలకు అందించే వైద్యం,విద్య విషయంలో ముందుంటాం...


పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తుంది.ఇప్పటికే జమ్మికుంట(15), హుజురాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30లక్షలు కేటాయించగా,తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేసింది.ఈ మేరకు వైద్య,ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి.ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా,దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారు..దీనిపై హర్షం వ్యక్తం చేశారు ప్రణవ్.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రులు,ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.



# మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

నీలగిరి వార్త ,మంచిర్యాల:

మంచిర్యాల సబ్ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ కార్యాలయంలో శుక్రవారం కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించారు భూ క్రయవిక్రయాల విషయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం సేకరించిన నివేదికను సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విజిలెన్స్ దాడులు జరుగుతాయని ముందస్తు సమాచారం మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణలోని డాక్యుమెంట్ రైటర్స్ తమ కార్యాలయాలను మూసివేశారు. ఈ దాడుల్లో ఐవోపీలు అనిల్ కుమార్ వరుణ్ ప్రసాద్ ప్రశాంత్ రావు రవీందర్ ఎమ్మార్వో లు దినేష్ చంద్ర శ్రీనివాస్ ఏజీ వెంకట్ రెడ్డి, కానిస్టేబుళ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి.ఏప్రిల్ 17,( నీలగిరి వార్త



ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ కాలేశ్వరం, అనంతరం కాటారం మండలం నస్తురుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు పటిష్టమైన బందోబస్తు కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నస్తూర్ పల్లి బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభా స్థలి వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని డీపీవోకు సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపట్టనున్న పనులను పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ మీటింగ్ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పిఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అంబులెన్సులు సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాళేశ్వర దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని ఈఓను ఆదేశించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి కేటాయించిన విధులపై ధ్రువీకరణ నివేదిక అందజేయాలని తెలిపారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 19, 20 తేదీలలో ఇసుక లారీలకు అనుమతి ఇవ్వొద్దని, మూసివేయాలని ఆయన తెలిపారు. విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో కు సూచించారు. అంతకుముందు కాలేశ్వరం నస్తూరి పల్లిలో సీఎం పర్యటన హెలిప్యాడ్ పనులను పరిశీలించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ కాటారం డిఎస్పి సూర్య నారాయణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకుంటలో అనాధలైన చిన్నారులకు విద్య వైద్యానికి చేరదీసిన వన్ హాస్పిటల్ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి

చొప్పదండి ని.వ ఏప్రిల్ 17 నీలగిరి వార్త



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంట గ్రామశీలో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు కోల్పోయి అనాధలైన ఇద్దరు బాలురలను చేరదీసి వారికి పూర్తిస్థాయిలో విద్య, వైద్యం అందించి ఆదుకోవడానికి దత్తత తీసుకున్నట్లు కరీంనగర్ కు చెందిన వన్ హాస్పిటల్ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి తెలిపారు, వివరాలలోకి వెళితే... చాకుంట గ్రామంలో ఐలవేణి తిరుపతి లావణ్యల దంపతులకు ఆదిత్య(12) శ్రీనివాస్ ( 9) ఇద్దరు కుమారులు ఉన్నారు, గత మూడేళ్ల క్రితమే లావణ్య కిడ్నీలు చెడిపోయి మృతి చెందగా, ఆరు రోజుల క్రితం తండ్రి తిరుపతి కూడా అనారోగ్యంతో హఠాన్మరణం చెందారు, దీంతో వారి కుమారులు అనాధలయ్యారు,నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్లకు నా అంటూ ఎవరు రక్తసంబంధీకులు లేకపోవడంతో ఏకాకిలయ్యాయి, తల్లిదండ్రులు కోల్పోయి తాతమ్మలు కూడా లేక అనాధలై అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తున్న వీరి గాధను తెలుసుకున్న కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి శుక్రవారం చాకుంట గ్రామశీలో అనాధ బాలలు ఉంటున్న పూరింటికి వెళ్లి వారిని పరామర్శించారు, ఈ సందర్భంగా సోదరులను అక్కున చేర్చుకుని అధైర్యపడవద్దని వారిద్దరికీ ధైర్యంగా ఉండాలని సూచించారు, ఈ సందర్భంగా అనాధ స్థితిలో అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో వైద్యులు మహేష్ రెడ్డి స్పందించి ఇద్దరు బాలలను పూర్తిస్థాయిలో విద్య పరంగా, వైద్యం అందించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు, కాగా వైద్యులు మహేష్ రెడ్డి చిన్నారులను చేరతీసుకొని మానవతా దృక్పథంతో వారి విద్యా వైద్య బాగోగులకు బాధ్యతలు స్వీకరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పిల్లలకు సాధారణ అవసరాలకుగాను నగదు సహాయాన్ని కూడా అందించారు, కార్యక్రమంలో సర్పంచ్ పురం రాజేశం మాధవి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, సురేష్, పొద్దుపొడుపు శంకర్ తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు,

# మహిళా పోలీసుల సాధికారతే లక్ష్యం







## రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

కరీంనగర్ ఏప్రిల్ 17 నీలగిరి వార్త

పోలీసు శాఖలో మహిళల ప్రాతినిధ్యం పెంచి, వారిని శక్తివంతమైన నాయకులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న 'షీ లీడ్స్' మహిళా పోలీసుల ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత పోలీసు శాఖలో మహిళలకు సివిల్ విభాగంలో 33 శాతం, ఏఆర్ విభాగంలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రారంభమైన 'షీ టీమ్స్' నమూనాను నేడు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 'భరోసా' కేంద్రాల పనితీరును సుప్రీంకోర్టు సైతం అభినందించడం గర్వకారణ మన్నారు. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. 'షీ లీడ్స్' ద్వారా మహిళా పోలీసులకు నాయకత్వ లక్షణాలు, సైబర్ క్రైమ్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ తో పాటు సీవ్యం కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం 40 మంది బ్లూ కోల్ట్ సిబ్బందికి 20 స్కూటీలు, పెప్పర్ స్ప్రేలు, హాట్ బాక్సులను డీజీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సైబర్ సేఫ్టీ, డ్రగ్స్ నివారణపై 'స్నేహిత' కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ డీజీపీలు, ఇతర పోలీసు ఉన్నతా


# చంద్రశేఖర్ కాలనీలో వ్యభిచార కేంద్రంపై రూరల్ పోలీసుల దాడి

## ఇంటి యజమానికి తెలియకుండా కిరాయికి తీసుకుని నిర్వహణ.

**నీలగిరి వార్త : నిజామాబాద్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో గుట్టుగా నడుస్తున్న వ్యభిచార కేంద్రంపై రూరల్ పోలీసులు గురువారం దాడి నిర్వహించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్టు పోలీసులు నిర్ధారించారు.దాడి సమయంలో అక్కడ ఉన్న మహిళలు మరియు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారం ఇంటి యజమానికి తెలియకుండా కిరాయికి తీసుకున్న వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.


ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రాంతంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత..!

**నీలగిరి వార్త హైదరాబాద్:ఏప్రిల్ 17**

హైదరాబాద్ శంషాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టులో గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టయింది, థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి ఈరోజు తెల్లవారుజామున హైదరాబాద్ వచ్చిన ఓ మహిళ ప్రయాణికురాలు నుంచి మూడు కిలోల గంజాయిని పట్టుకున్నారు కస్టమ్స్ అధికారులు రాజీవ్ గాంధీ అంతర్జాతీ య విమానాశ్రయం కేంద్రం గా జరుగుతున్న డ్రగ్స్ రవాణాకు కస్టమ్స్ అధికారులు చెక్ పెట్టారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం ఉదయం థాయ్ ఎయిర్ వేస్ విమానంలో బ్యాంకాక్ నుంచి హైదరా బాద్ వచ్చిన మహిళ ప్రవర్తన అనుమానాస్ప దంగా ఉండటంతో కస్టమ్స్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అందులో దాచి ఉంచిన డ్రగ్స్ బయటపడ్డాయి.స్వాధీనం చేసుకున్నది సాధారణ గంజాయి కాదని, అధిక మత్తునిచ్చే హైడ్రోపోనిక్ గంజాయి అని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి భారీ ధర ఉంటుంద ని చెప్పారు. పట్టుబడిన మహిళను అరెస్ట్ చేసి, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఆమె కేవలం కొరియరా? లేక అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాతో సంబంధాలున్నా యా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు.నగరంలో ఎవరికి ఈ డ్రగ్స్ డెలివరీ చేసేందుకు ఆమె వచ్చిందనే వివరాలు రాబ ట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల బ్యాంకాక్, దుబాయ్ వంటి ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ అక్రమ రవాణా పెరిగిన నేపథ్యంలో, శంషా బాద్ విమానాశ్రయంలో నిఘాను మరింత పటిష్ఠం చేసినట్లు అధికారులు వెల్లడించారు.



# ఆర్మూర్‌లో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం విజయవంతం

**నీలగిరి వార్త : ఆర్మూర్ న్యూస్**

ఆర్మూర్ పట్టణంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన సమావేశంజరిగింది.కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమృత రెడ్డి మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై, రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ మోహన్ రెడ్డి సార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలనితెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది రహదారి భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రధాన సూచనలు:హెల్మెట్ ధరించడంతప్పనిసరిట్రాఫిక్ నియమాలను పాటించడంవేగాన్ని నియంత్రించడంమద్యం సేవించి వాహనం నడపకూడదుఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.




# ఆర్మూర్‌లో విహెచ్‌పీ బజరంగ్ దళ్ నిరసన.

## దేశంలో పెరుగుతున్న విఘాతక చర్యలపై ఆందోళన.

## లవ్ జిహాద్, అక్రమాలపై ప్రజల్లో చైతన్యం కల్పించిన నాయకులు

**నీలగిరి వార్త : ఆర్మూర్ న్యూస్**



ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వ హిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో దేశంలో పెరుగుతున్నట్లు భావిస్తున్న విఘాతక మరియు సామాజిక అసాంతృప్తి కలిగించే చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాసిక్‌లో టిసిఎస్ సంస్థలో వెలుగుచూసిన ఘటనను ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా "లవ్ జిహాద్" పేరిట జరుగుతున్నట్లుగా భావిస్తున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా అటవీ భూములు, ప్రభుత్వ భూములు, సైనిక మరియు రైల్వే భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అలాగే ఆహార పదార్థాలను ఉద్దేశపూర్వకంగా అపవిత్రం చేసే చర్యలు, కొన్ని ప్రాంతాల్లో హిందూ కుటుంబాలపై వేధింపులు, గిరిజన బాలికలపై జరుగుతున్న అకృత్యాలపై కూడా వారు తీవ్రంగా స్పందించారు. ఇటువంటి చర్యలు దేశ సామరస్యానికి భంగం కలిగిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిపిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క్ ప్రముఖ్ అల్లపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, జిల్లా ప్రచార ప్రముఖ్ బొచకర్ నిఖిల్, నగర ఉపాధ్యక్షులు గంజాల ప్రేమ్, సహ కార్యదర్శి బోబిడే కరణ్, సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, సహ సంయోజక్ అభిలాష్, సేవా ప్రముఖ్ శ్రీకాంత్, సప్తాహిక్ మిలన్ అరవింద్, సత్సంగ్ ప్రముఖ్ సచిన్, బలోపాసన ప్రముఖ్ సాయి, సంస్కృత ప్రముఖ్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనకు మద్దతు తెలిపారు. ఈ నిరసన ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించి, దేశ వ్యతిరేక మరియు సామరస్యానికి భంగం కలిగించే చర్యలను అరికట్టాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి





## పతి నివాస ప్రాంతానికి శుద్ధి జలాలు సరఫరా జరగాలి..

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి..

**నీలగిరి వార్త నిజామాబాద్, ఏప్రిల్ 17 :**

వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది వేసవిలో ఏయే ప్రాంతాలలో దాహార్తి సమస్యలు ఉత్పన్నం అయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున, తాగునీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. చుక్క నీరు కూడా వృధా కాకుండా చూడాలని, చివరి ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలలోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి నెలకొనకుండా అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా మంచినీటి కోసం ప్రజలు నిరసనకు దిగితే, సంబంధితఎం.పీ.డీ.ఓలను బాధ్యులుగాపరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని, ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులలో ప్రజల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. చేతి పంపులు, బోరు బావులకు తక్షణమే ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఆటంకం కలిగేలా పైప్ లైన్లను ధ్వంసం చేయడం, వాల్వ్ లకు నష్టం చేకూర్చే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు త్వరితగతిన అట్టి వ్యక్తిని కాపాడడానికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుంది పోలీస్ కమిషనర్ వెల్లడి..






## జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాల నిర్వహణ

## ప్రతి ఒక్కరూ సిపిఆర్ పద్ధతి అవగాహన కలిగి ఉండవలెను

**నీలగిరి వార్త నిజామాబాద్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలునియంత్రించడం ప్రజలలో ట్రాఫిక్ నియమాలు పట్ల బాధ్యత భావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు . ఇందులో భాగముగా నేడు ఐదవ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు బ్లూ కోర్టు సిబ్బందికి మరియు ఆటో డ్రైవర్లకు పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్ హాజరు కావడం జరిగింది.ఈభాగంగా ప్రాణరక్షణకు సంబంధించిన అత్యవసర నైపుణ్యాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు వంటి ప్రజలతో నిత్యం సంబంధం కలిగిన వర్గాలు తప్పనిసరిగా జూ= విధానం గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ప్రస్తుతం గుండెపోటు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించడంలో సిపిఆర్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. అయితే సమాజంలో ఇంకా చాలామందికి ఈ పద్ధతి పై సరైన అవగాహన లేదని ఆయన ఆందోళన వ్యక్తం పారు. ఈ శిక్షణలో సిపిఆర్ విధానం , ప్రాథమిక ప్రథమ చికిత్స అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలసమయానికి సరైన సహాయం అందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, అందుకు సిపిఆర్ వంటి నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో భద్రతా చైతన్యం పెంపొందించి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈకార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్ జి.బస్వా రెడ్డి , నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సీ.పి మస్తాన్ అలీ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , ట్రాఫిక్ సి ఐ శ్రీ ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ వినోద్ , డాక్టర్ శ్రీ విశాల్ (ఐ.ఎమ్.ఏ ప్రెసిడెంట్ ) , డాక్టర్ రామనేశ్వర్ న్యూరాలజిస్ట్ , ( ఐ.ఎమ్.ఏ ట్రెజరీ ), డాక్టర్ శ్రీశైలం (పీడియాట్రెస్ట్) , డాక్టర్ విట్టల్ అనస్తేషియా స్పెషలిస్ట్, మరియు ఐటీ కోర్స్ సిబ్బంది, బ్లూ కోర్ట్ సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు